వినాయక ఆలయం ప్రారంభం

పూర్ణామార్కెట్, ఫిబ్రవరి 10(ప్రభన్యూస్) : దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 35వార్డ్ పూర్ణ మార్కెట్ ఆవరణలో శ్రీ విశాఖ విజయ వినాయక ఆలయాన్ని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు స్వామివారి దర్శనం చేసుకుని, అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవం చేసి తదుపరి అన్నదాన కార్యక్రమం ను ఎమ్మెల్యే మేయర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

కార్యక్రమంలో 35వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలుపన కనకరెడ్డి, మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ పూర్ణ మార్కెట్ వర్తక సంఘ సభ్యులు సాహో, కొండ రామకృష్ణ అలుపనచక్రధర్ రెడ్డి, గుజ్జు శ్రీనివాస్, పట్నాన పైడ్రాజు, బత్తుల రాము, వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపు ఇవ్వండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 10(ప్రభన్యూస్) ఃరాష్ట్రంలోని ఇటీవలె ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నర్సరీల రిజిస్ట్రేషన్ నుంచి చిన్న చిన్న నర్సరీ వ్యాపారస్తులకు నర్సరీ రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా అవకాశాన్ని కల్పించాలని ఉత్తరాంధ్ర నర్సరీ అసోసియేషన్ సభ్యులు పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని కోరుతూ గురువారం ఆయన ఇంటివద్ద వినతి పత్రం అందజేశామని ఉత్తరాంధ్ర నర్సరీ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవలే మొక్కలు అమ్మే ప్రతి ఒక్కరికి రిజిస్ట్రేషన్ అనివార్యం చేశారన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో చాలా నర్సరీలు సాటిలైట్ నర్సరీలు మొక్కలు ఇతర ప్రాంతాలనుంచి తెచ్చుకుని అమ్ముకునే నర్సరీలు ఉన్నాయన్నారు. ఈ నర్సరీల ద్వారా సుమారు పదివేల మందికి ఉత్తరాంధ్రలో కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు ఆకులచలపతిరావు , ఆర్ శ్రీనివాసరావు, ప్రతాప్ సింగ్ తోమర్, శీలంశెట్టి విశ్వేశ్వర్, కుమార్, లక్ష్మన్. సుధాకర్, సుధీర్, బి.అప్పారావు, స్నేహలత, వీరాస్వామినాయుడు, ప్రసాద్, సుబ్బారావు, త్రిమూర్తులు, గోవిందరాజులు , ధర్మారావు , నాగేశ్వరరావు, ఈశ్వరరావు ,పరమేశు , గణేష్ , సతీష్ పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపుతున్న ప్రభుత్వాలు

సీపీఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి పైడిరాజు

పూర్ణామార్కెట్. ఫిబ్రవరి 10(ప్రభాన్యూస్): పెంచిన ఆస్థి, చెత్త పన్నులు రద్దు చేయాలని, అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు వెంటనే పునర్నిర్మించాలి, విశాఖ ఉక్కు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పారిశ్రామిక వేత్తలకు అమ్మకాలు ఆపాలని గురువారం విశాఖ నగరంలో పాత నవరంగ్ సినిమాహాలు వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి పూర్ణమార్కెట్ అలంకార్ సినిమాహాలు మీదగా దుర్గాలమ్మ గుడి వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశ ప్రజలను పూర్తిగా మోసం చేస్తున్నారని 2015-16 బడ్జెట్లో దేశ ప్రజలకు రానున్న ఐదు సంవత్సరాల కాలంలో 6 కోట్ల ఇల్లు నిర్మించి 24 గంటలు విద్యుత్ మంచినీరు పారిశుద్ధం ఇబ్బంది లేకుండా చేస్తామని అప్పటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లే పార్లమెంటులో చెప్పారన్నారు. రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని దేశంలో ఉన్న 22 వేలు మార్కెట్ యార్డులను ఎలక్ట్రానిక్ యార్డులుగా చేస్తామన్నారు. సీపీఐ నాయకులు ఎం మన్మధరావు, ఎం శ్రీనివాసరావు, బిసాంబయ్య, ఎం.ఆదినారాయణ, ఎం.కృష్ణ, కె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ కమాండెంట్‌కు అభినందనలు

ఉక్కునగరం, ఫిబ్రవరి 10(ప్రభన్యూస్) ఃస్టీల్‌ప్లాంట్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అత్తర్‌మహ్మద్‌హనీబ్‌కు గురువారం ఉక్కు ఇంటక్ కార్మిక సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ప్లాంట్ భద్రతకు సిఐఎస్ఎఫ్ చేపడుతున్న చర్యలకు యూనియన్ తరుపున పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మంత్రి రాజశేఖర్, డి సంపూర్ణం, జివి సుబ్బయ్య, ఆర్ జగదీష్‌కుమార్, డి కృష్ణ కొమ్ము ప్రసాద్, ఎ సత్యనారాయణ, ఎవికె రాజు, నారాయణ, పివి గణేష్, ఎస్ఎ నాయుడు గంగవరం గోపి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VISWANDHA PREM (Old Name),** S/O VISWANADHA SRINIVASA RAO F-1,RATNA APT,BESIDE HDFC BANK, KVR ESTATES, SALUR VIZIANAGARAM .CHANGING MY NAME FROM **VISWANDHA PREM (**Old Name) To **VISWANADHA PREM (**New Name) HENCE FORTH I AM BEING CALLED AS **VISWANADHA PREM** (New Name) FOR ALL PURPOSES.

CHANGE OF NAME

I,undersigned **PUNURU NIVADITHA (Old Name),** W/o Punuru Devaraaj reddy,R/o51-1-1,Block-A,Flat No-1602, Lansum Oxygen Towers, Seethammadhara, Visakhapatnam-530013, Changing My Name From **PUNURU NIVADITHA (**Old Name) To **PUNURU NIVEDITHA REDDY** (New Name) Shall Hence Forth I am Being Called as **PUNURU NIVEDITHA REDDY** (New Name) W/o Punuru Devaraaj Reddy For all Purposes.

kotak®

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27, బికెసి సి-27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబాయి- 400051.

శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, ది ల్యాండ్ మార్క్, డి.నెం.10-1-8/20, వాల్తేర్, అప్‌ల్యాండ్స్, విశాఖపట్టణం-530003

వేలం కమ్ అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే చేపట్టబడిన స్వాధీనతను అనుసరించి రుణగ్రహీత అనగా **1) శ్రీ ఉడిగ సాయి ప్రకాష్** తండ్రి తమ్మారావు ఉడిగ, నివాసం డోర్ నెం. 43-5-19/10, ఫ్లాట్ నెం.ఎఫ్-2, సంపత్ ఎన్‌క్లేవ్, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్టం-530016, ఆంధ్రప్రదేశ్, **వద్దకూడా: శ్రీ ఉడిగ సాయి ప్రకాష్,** అక్కౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు, రీజనల్ ఆడిట్ ఆఫీస్ (ఎంఇఎస్), ఎంఇఎస్ కాంప్లెక్స్, మద్‌పార్థ్ సికింద్రాబాద్-09, తెలంగాణ **వద్దకూడా: శ్రీ ఉడిగ సాయి ప్రకాష్,** ఇం.నెం.54-20/6-1, కనకదుర్గా ఆఫీసర్స్ కాలనీ, రింగ్‌రోడ్, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. **వద్దకూడా: శ్రీ ఉడిగ సాయి ప్రకాష్,** ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, ఆర్ఆర్ హైట్స్, అశోక్‌నగర్, చిన్నముషిడివాడ, విశాఖపట్టం-531173, ఆంధ్రప్రదేశ్ వారి నుండి చెల్లింపు మరియు/లేదా పరిస్కారమయ్యే తేదీ వరకు వర్తించే రేట్ల వద్ద తదుపరి వడ్డీ ప్లస్ వర్తించే విధముగా తదుపరి వడ్డీ, అయిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి **29 అక్టోబరు, 2019** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.17,77,594.88పైసలు (పదిహేడు లక్షల డెబ్భై ఏడు వేల ఐదు వందల తొంభై నాలుగు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** రాబట్టుట కొరకు దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** స్థిరాస్తుల యొక్క వేలం ద్వారా అమ్మకం కొరకు సీలు వేసిన కవరులో దిగువ సంతకందారునికే ప్రతిపాదనలు కోరబడినవి.

హామీగల ఆస్తి వివరణ: శ్రీ ఉడిగ సాయి ప్రకాష్ ద్వారా తనఖా ఉంచిన స్థిరాస్తి: విశాఖపట్టం, పెందుర్తి, చినముషిడివాడ, ఫ్లాట్ నెం.39, 40 & 41, సర్వే నెం. 94/2 నుండి 8, శ్రమశక్తినగర్ దగ్గర, అశోక్‌నగర్, ఆర్ఆర్‌హైట్స్, 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.201 కలిగి విశాఖపట్టం వద్ద ఉన్న ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.202, **దక్షిణం:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం.

రిజిస్ట్రర్ డాక్యుమెంట్ నెం. 5499/2012 ప్రకారం రిజిస్ట్రర్ సేల్‌డీడ్ తేది: 19.12.2012 క్రిందకు వస్తున్నది.

రిజర్వు ధర రూ. 27,56,250/- , ఇఎండి మొత్తం (అనగా రిజర్వు ధర యొక్క 10%) : రూ. 2,75,625/-

దిగువ సంతకందారు **10.03.2022న ఉ॥11.30గంటల నుండి మ॥3.30గంటల** మధ్య ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి / ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులను పరిశీలించుకొనుటకు ఏర్పాట్లు చేసెదరు. దిగువ సంతకందారు అతని పూర్తి విచక్షణ మేరకు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు నుండి అభ్యర్థనపై బ్యాంక్ యొక్క పనివేళలలో ఏదేని ఇతర పనిరోజులలో ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులు పరిశీలనకు ఏర్పాటు చేయగలరు.

కవర్‌పై **శ్రీ ఉడిగ సాయి ప్రకాష్ (రుణగ్రహీత)** యొక్క విషయంలో ఆస్తి కొనుగోలు కొరకు అని పేర్కొంటూ సీలు వేసిన బిడ్లు పంపాలి. "అధీకృత అధికారి **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,** నెం.6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్-82, ఇండియా మరియు / లేదా వద్ద కూడా: **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, 2వ అంతస్తు, ది ల్యాండ్ మార్క్, డి.నెం.10-1-8/20, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, విశాఖపట్టం-530003, ఇండియా,** చిరునామాకు **విశాఖపట్టం** వద్ద చెల్లించబడే విధముగా **"కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** పేరున పైన తెల్పిన విధముగా బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) కొరకు పెద్యూర్డ్ బ్యాంక్ యొక్క డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌కు సీలు వేసిన కవర్లో బిడ్డరు **15-03-2022న సా॥4.00గంటల వరకు** దిగువ సంతకందారునికి చేరువిధముగా పంపాలి మరియు వేలం/అంతర్గత బిడ్డింగ్ అదే ప్రదేశం వద్ద **16-03-2022న మ॥1.00గంటలకు** జరుగును. హాజరైన బిడ్డర్లు వారి ప్రతిపాదనలను సవరించి పెంచుకొనవచ్చును.

హామీ గల ఆస్తి యొక్క వేలం / అమ్మకం నిర్ధారణపై సఫలీకృతబిడ్డరు / కొనుగోలుదారు అదేరోజు బిడ్డింగ్ మొత్తం యొక్క **25%** (సదరు ఇఎండి మొత్తం యొక్క **10%** తో సహా) జమచేయాలి. మరియు మిగిలిన **75% 15 రోజులలోపు** చెల్లించాలి. విఫలమైన యెడల బిడ్డరుచే ఇప్పటికే చెల్లించిన పూర్తి మొత్తం బ్యాంక్ వారిచే జప్తుచేయబడును.

నిబంధనలు మరియు షరతులు :

(i) అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** మరియు అమ్మకం యొక్క నియమనిబంధనలు మేరకు మరియు దిగువ పేర్కొన్న నిబంధనలను అనుసరించి ఉంటుంది. అయితే అధీకృత అధికారి నియమనిబంధనలు మార్చుట లేదా వ్యత్యాసం చూపుటకు పూర్తి విచక్షణ హక్కు కలిగి ఉన్నారు.

(ii) పై పెద్యూలులో నిర్దేశించిన హామీ గల ఆస్తుల యొక్క వివరాలు అధీకృత అధికారి యొక్క ఉత్తమ నమ్మకం మేరకు తెలుపబడినవి అయితే అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుగా తెలుపబడుట లేదా తెలుపకపోవుట కొరకు జవాబుదారికాదు.

(iii) హామీగల ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు మరియు అమ్మకం అత్యధిక బిడ్డరునకు నిర్ధారించబడును. అయితే అధీకృత అధికారి అత్యధిక బిడ్ లేదా ఏదేని లేదా అన్ని బిడ్డను అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు ఏ కారణం చూపకుండానే ఏదైనా బిడ్ అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అతని పూర్తి విచక్షణ మేరకు హక్కు కలిగి ఉన్నారు.

(iv) బిడ్ సమర్పించు సమయంలో బిడ్డర్లు సరైన డాక్యుమెంట్ల ద్వారా వారి గుర్తింపు యొక్క రుజువు సమర్పించాలి మరియు ప్రతినిధిగా వేలంలో ఒక వేళ వారు పాల్గొంటే అథరైజేషన్/రిజల్యూషన్/ పవర్ ఆఫ్ అటార్నీ ప్రిన్సిపల్ వారిచే వ్రాయబడిన మొదలగునవి కూడా సమర్పించాలి.

(v) ఎట్టి పరిస్థితులలోను బిడ్డర్లు బిడ్లు విరమించుకొనుటకు అనుమతించబడరు.

(vi) ఒకవేళ బిడ్లు తిరస్కరించబడితే అధీకృత అధికారి ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తుల యొక్క అమ్మకం కొరకు బిడ్డర్లు లేదా ఇతర వ్యక్తులతో సంప్రదింపులు చేయగలరు.

(vii) రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొదలగు వాటితో సహా అన్ని చట్టబద్ద బకాయిలు /ఇతర బకాయిలు కొనుగోలుదారు చెల్లించాలి.

(viii) సదరు ఆస్తికి సంబంధించి అన్ని చెల్లింపులు అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటిఛార్జీలు మరియు ఏదేని ఇతర బకాయిలు లేదా పన్నులు సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు చెల్లించాలి.

(ix) సఫలీకృత బిడ్డరు టిడిఎస్ కొరకు అమ్మకపు ధర యొక్క 1% (అమ్మకపు ప్రక్రియల యొక్క మొత్తంలో) చెల్లించాలి మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికెట్ సమర్పించాలి మరియు అధీకృత అధికారిచే ప్రతిపాదన అంగీకరించిన **15 పని రోజులలోపు** లేదా అధీకృత అధికారిచే తగిన విధముగా అటువంటి ఇతర పొడిగింపు సమయంలోపు ఇఎండి సర్దుబాటుతో అమ్మకపు ధర యొక్క పూర్తి మొత్తం (టిడిఎస్ కొరకు 1% మినహాయింపు తరువాత) జమచేయాలి. లేని యెడల బయానా సొమ్ము జప్తు చేయబడును.

(x) రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్న బిడ్లు పూర్తిగా తిరస్కరించబడును.

(xi) ఇఎండి కొరకు అసలు డిమాండ్ డ్రాఫ్టులు/పే ఆర్డర్ లేకుండా సమర్పించిన బిడ్లు పూర్తిగా తిరస్కరించబడును.

(xii) **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** లేదా దీని ఉద్యోగులు అమ్మకం కొరకు ఉంచిన ఆస్తులకు సంబంధించి ఏ వ్యక్తి నుండి అయినా ఏవేని క్లయింల కొరకు బాధ్యులు కారు

(xiii) ఏవేని ఇతర రుణభారాలు బ్యాంక్ వారికి తెలియవు. అధీకృత అధికారి లేదా బ్యాంక్ వారు వేలం చేయనున్న ఆస్తులకు సంబంధించి ఏదేని ఛార్జ్, లీన్, రుణభారాలు లేదా ప్రభుత్వం లేదా ఏవ్యక్తికి అయినా ఏవేని ఇతర బకాయిల కొరకు బాధ్యత వహించరు. అనక్తిగల బిడ్డరు చట్టబద్ద బకాయిలు, ఆస్తి పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు మొదలగు వాటితో సహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి వారు స్వయంగా విచారించుకొనగలరు.

(xiv) బ్యాంక్ వారికి అంగీకరించిన విధముగా వారు లేదా అందులో భాగానికి అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి బ్యాంకు యొక్క బకాయిలు అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు ఏ సమయంలోనైనా రుణగ్రహీతలు/గ్యారంటారు/లు/ తనఖాదారు/లుచే/ తరపున చెల్లించిన ఆస్తి యొక్క వేలం/అమ్మకం రద్దుచేయబడును. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏ సమయంలోనైనా అంగీకార యోగ్యం కాని ఏవేని లేదా అన్ని బిడ్లు అంగీకరించుట లేదా తిరస్కరించు హక్కు లేదా వాయిదా వేయుట/రద్దు చేయుట/సర్దుబాటు చేయుట/నిలిపివేయుటకు లేదా వేలం యొక్క నిబంధనలు మార్చుట చేయగలరు మరియు అతని నిర్ణయమే దీనికి సంబంధించి తుది నిర్ణయంగా ఉండగలదు.

(xv) అమ్మకపు సర్టిఫికెటు బిడ్ సమర్పించిన వారి పేరున జారీచేయబడును.

(xvi) తదుపరి వివరాల కొరకు **శ్రీ ఆర్ రామచంద్రన్ మొబైల్ నెం.+91 9515662010, శ్రీ నాగేంద్ర మొబైల్ నెం.9394083415,** లో ఏదేని పనిరోజున కార్యాలయ వేళలలో సంప్రదించగలరు.

ఈ వేలం అమ్మకం ప్రచురణ SARFAESI Act క్రింద ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఇటివలి నోటిఫికేషన్ అనుసరించి https://www.kotak.com/en/bank-auctions.html వద్ద తెలుపుతూ బ్యాంక్ యొక్క అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఉంచబడినది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకపు ప్రకటన

రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇప్పటికే పంపబడినది మరియు మొదటి వేలం అమ్మకం సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలలో 15-08-2020న ప్రచురించబడినది తదుపరి రెండవ వేలం అమ్మకం ప్రకటన ద్వారా వేలం తేదీ లోపు ఇప్పటి వరకు వడ్డీ మరియు అనుషంగిక వ్యయాలు పైన పేర్కొన్న విధముగా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి, లేని యెడల ఆస్తి వేలం చేయబడును/విక్రయించబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకోబడును.

తేది : 11-02-2022
ప్రదేశం : విశాఖపట్టం.

సం/- అధీకృత అధికారి,
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు